వాన దంచేస్తోంది. టాపుమీద పడే ధారల శబ్దం సిమ్ఫనీయే పన్ మ్యూజిక్‌లా వుంది.

కారు దీపాల వెలుగులో ప్రహరీ గోడ ప్రస్ఫుటంగా కనబడుతోంది.

# యువర్ సీక్రెట్స్ ఆర్ సేఫ్ విత్ మి

## కె. వివేకానందమూర్తి

అగ్గిపుల్ల వెలగ్గానే గీసిన శబ్దం. కాంతి కంటే ధ్వని లేటయింది. సిగరెటు తుద ముట్టించి పుల్లని తుద ముట్టించేడు. ఒక్కసారి దమ్ములాగేడు. కాసవంగి స్పీడో మీటర్ లైటు వెలుగులో మణికట్టు చూసుకున్నాడు ఫణి పదకొండు న్నర. నుదురు బిగించి రెప్పలు పైకి విప్పి చూసేడు. వాన వినిపిస్తోంది చూపు కదిపి ముందులైట్ల కాంతిని చూసేడు. కిరణాలింకా ధారల్లో తడుస్తున్నాయి. వాన కనిపిస్తోంది. సీట్లోంచి హేండ్‌గన్ చేతికి తీసుకున్నాడు. నల్లగా మెరిసింది ఒకసారి ప్రహరీ కేసి చూసి ఇంజన్ హెడ్‌లైట్స్‌తో సహా ఆఫ్ చేసి డోర్ తెరిచేడు వాన పుర్ర శబ్దం ఒక్కసారి వాల్యూమ్ పెంచినట్టయింది. తలకి కేప్ తగిలించుకుని, వొంటిమీద రెన్‌కోటు సర్దుకుని సిగరెట్ గట్టిగా ఒక సారి పీల్చి పారేసేడు కారు దిగి డోర్ వెనక్కి తోసేడు. జుబ్‌మని పడింది. మెల్లగా ప్రహరీ వెపు నడిచేడు.

గేట్ దగ్గిరికి వెళ్ళి జేబులోంచి టార్చి తీ. దాని వెలుగుతో నేమ్‌ప్లేట్ వెదికేడు అనుమానంలేదు. అదే యిల్లు. వానలో స్తంభంలా తడుస్తూ క్షణం అలాగే నిలబడ్డాడు వర్షాన్ని లెక్కచేసే దృష్టి అతడి కున్నట్టులేదు. మెల్లగా గేటు తీసి లాన్‌లో ముందుకి నడిచేడు. యిల్లు దగ్గరవుతోంది. అద్దాల వెనుక లైట్లకాంతి తెలుస్తోంది.

తలుపు సమీపించి ఏదో మేజిక్ చేసేడు. కాస తోసి సన్నటి సందులోంచి చూసేడు.

లోపలికి ఓ మూలగా డైనింగ్ టేబుల్- అతను భోంచేస్తున్నాడు. ఆమె వడ్డిస్తోంది. తను ముందుగా ముగించినట్టుంది.

తలుపుని పూర్తిగా తోసేడు. చప్పుడవలేదు. కుడిచేతితో గన్ పట్టుకుని వారివేపు నిదానంగా నడిచేడు. కొన్నిగజాల దూరంలో ఆగేడు. యిప్పుడతని ముఖంమీద లైటు పడి గుర్తు తెలుస్తోంది. వాళ్ళిద్దరూ గమనించలేదు.

"ఇది ఎన్నోసారో చెప్పటం. ఎంత ప్రేమ ఎంత చెప్పినా ఎక్కువగా చెప్పటమే కనిపిస్తోంది. పులుసులో దుంప ముక్కలు కనిపించడంలేదా? ఆ చక్రవర్తి మాత్రం కనిపించడు. రోజూ నన్ను బోర్ చెయ్యడానికి మీకు మరో పద్ధతి తెలీదు లాగుంది,"

"నీ ముఖం! చక్రవర్తి పులుసులో కనిపిస్తాడా. పూరీలో వుంటాడుగానీ పూరీ నుంచి కలకత్తా ట్రాన్స్‌ఫర్ కావచ్చని రాశాడు ఏమయిందో, మజ్జిగ వెయ్యి. వాడు పెరుగు తప్ప వేసుకోడు"



"తెలుసు. చాలా సార్లు తోడెట్టమని నా ప్రాణాలు తోడేడు. అంత స్నేహితుడైతే అర్జంటుగా ఓసారి వచ్చి మీ విరహ వేదన తీర్చ" సడెన్‌గా ఆగిపోయి, శపించే బొమ్మయిపోయినట్టు బిత్తరపోయింది ఫణిని చూడగానే ఉమాదేవి. పార్థసారధి తల తిప్పిచూసేసరికి ఫణి చేతులు పైకెత్తి చిరునవ్వుతో కనిపించేడు. పార్థసారధి హఠాత్సంతోషంతో లేచి- "ఒరే చక్రవర్తీ" అంటూ ఫణి చక్రవర్తి దగ్గిరిసా వెళ్ళి భుజం మీద ఎడంచెయ్యివేసి భార్య కేసి తిరిగేడు- "నే చెప్పలేదూ వుమా! థింక్ ఆఫ్ ది డెవిల్! వీడే చక్రవర్తిగాడు. ఎలా వూడిపడాడో చూశావా? రారా. ఓ టవలియ్యి. తల తుడుచుకుంటాడు- కాళ్లూ చేతులూ కడుక్కురా- మరో ప్లేటో అన్నం వడ్డించు" అంటూ డైనింగ్ టేబుల్ దగ్గిరికి నడిచేడు.

ఫణి "నమస్తే" అంటూ టవల్ అందుకున్నాడు. కేప్. గన్, రైన్‌కోటు తీసి సోఫా అంచున ఉంచేడు.

ఉమాదేవి ప్రతినమస్కారం. నోట్లో నలిగిపోకపోయినా అతను పట్టించుకొనేలా లేదు.

పార్థసారధి పిలిచేడు. "రారా వడ్డిస్తోంది."

"రాత్రికి అన్నం మానేశాను." అని ఉమాదేవిని చూసి జేబులోంచి పసా తీస్తూ సోఫాలో కూర్చున్నాడు ఫణి.

నేప్కిన్‌తో కడుక్కున్న చెయ్యి తుడుచుకుని, మూతి అదుకుంటూ పార్థసారధి "ఇదో కొత్త ఇంప్రూవ్‌మెంటన్నమాట" అంటూ తనూ వెళ్ళి సోఫాలో కూలబడ్డాడు.

ఫణి సీసామూత విప్పుతున్నాడు.

"నన్ను చూడకుండా చచ్చిపోతా వనుకున్నానుసీసాకేసి దీనంగా చూస్తూ అన్నాడు పార్థసారధి.

"యింకా మధ్యాహ్నం భోజనం మానలేదు..గ్లాసు!" ఉమాదేవి ఐస్ వాటర్ సీసా, ఖాళీగ్లాసు తెచ్చి, టీపాయ్ మీద పెట్టింది.

"నా అలవాటు క్షమించక తప్పదు" అందామనుకున్నా కానీ తేలిగ్గా క్షమించేశారు. అన్నాడు ఫణి ఉమాదేవి ప్రక్కగంటచూస్తూ.

ఉమాదేవి ఆ చూపుని కలుసుకోలేక తన చూపు తిప్పి ఆధారం కోసం భర్తని చూస్తే పార్థసారధి తల వంచి సిగరెట్టు వెలిగించుకుంటున్నాడు. ఆమె వెనక్కి తిరిగింది.

ఫణిగ్లాసులో విస్కీ-వంపి, నీళ్ళు కలుపుకున్నాడు. పార్థసారధి పిలిచేడు - "రా! ఉమా!- కూచో!

"గిన్నెలు సర్దేస్తా!" ఆమె తిరక్కుండానే చెప్పి కదలింది.

పార్థసారధి మాటలు మొదలెట్టేడు—

"ఊఁ, అసలేవిట్రా నీ వుద్దేశం? మా పెళ్ళికిలాగూ రాకుండా నాకు చెప్ప తప్పించుకున్నావు. అన్నిసార్లు వస్తానని అరవైసార్లు మానేశావు. నీ గురించి తెల్సుకోని రోజులేదు."

"యిప్పుడేనా యిలా కల్సినందుకు సంతోషించు అసలు నేవచ్చిన పని పేప' గిన్నెలు సర్దడం ఆగింది. వేటకని వస్తే పిడకల వేటలా నువ్వు తగిలావు."

"సర్లే వెధవ జోక్స్. నన్ను వెతుక్కోవాలని అనిపించకపోతే రాగలవా చెప్పు! ఉమకి చాలాసార్లు చెప్తున్నా నీ గురించి. నీ తత్వం గురించి. వానలాగో, వరదలాగో ఎప్పుడో ఒకప్పుడు వచ్చి పడతావని. పార్థసారధి సిగరెట్ దమ్ము లాగేడు. "అదిసరే గానీ ఏవిటీ రావటం? సామానేదీ విలన్‌లాగా అగన చేతో పట్టుకు తిరగడమే

# స్వస్తి!

జలగలను బోలె నిర్భాగ్య జనుల రక్త
మాహరించుచు దుష్ట దేహమును
పెంచు
మేడలో మృష్టభోజన మేళనమున
పొంగు దీపావళి స్తోత్రభాతి నీకు!
శ్రేష్ఠమౌ దీపంబు సంతరించి
సౌధజఠరాంతర తమి ప్రసంచయ
ముల
అలపెరుంగక పేదవాడలకు తరుము
దివ్య దీపోత్సవము! నిజ తృప్తి
యగునె?
గుడిసెలో కటుపెట్టక — క్రూరరోగ
భాక్కులను పల్కరింపక — పథము
నందు
భిక్షుకుల వంక జూడక పెద్దతనము
నిలుపుకొనుచున్న పర్వమా! నీకు
శుభమె?

## శనగన నరసింహస్వామి

ఏటీ! అహా వేట నీ హాబీకదూ ఏ అడవికెనా పోయి తిన్నగా ఇటు వస్తున్నావా?"

ఫణి నవ్వేడు "నువ్వున్న ఈ ప్రదేశం అడవి కాదూ!"

"అంటే వెధవా! నీ ఉద్దేశం నేను జంతువుననా!"

"కాదు అయినా నా కిప్పుడు జంతువేట కాదు. వెన్నెల వేట అడవి కాసిన వెన్నెల వేట- ఐ మీన్ అడవిలో కాసే వెన్నెల వేట. ఉమాదేవి టాబ్లెట్ మింగినట్టు గుటక మింగి గొంతు తడిచేసుకుంది.

"నిజమేరా ఎక్రీ, మనద్దరం బాగా దూరమయిపోయాక మన స్నేహం అడవి కాసినవెన్నెలే అయింది. దాన్నలాగైనా వేటాడాల్సిందే భోజనం అయిపోయింది కానీ లేకపోతే నేనూ ఓ పట్టు పట్టేవాణ్ణి — ఊఁ యింతకీ యిదేనా రావటం!"

"లేదు. ఉదయం వూళ్ళో టి. బి.లో దిగా వుదో గరత్యా. యివాళా రేపూ కేంపు. నీ ఎడ్రసు రేపు తెనుక్కుందా మనుకున్నా. రేపు కాస్త ఖాళీ చాలా రోజులైంది షికారీ చేసి. సాయంత్రం సరదాగా బైలేరితే వాన ముంచుకొచ్చింది. కారుకూడా కాస్త ట్రబులిచ్చేసరికి చీకటిపడిపోయింది. నేను నీ దగ్గర కొచ్చి పడాను."

"ఒరేయ్! యీ వూళ్ళో నేనున్నానని తెల్సు. నీకోసం కనిపెట్టుకున్నానని తెల్సు. తిన్నగా ఇంటికి రాకుండా టి.బి.లో దిగుతావా!" అగి అన్నాడు. "వెధవా కనీసం నా తృప్తి కోసమన్నా నీ కోసమే వచ్చానా అని అబద్ధం చెప్పొచ్చుగా."

ఉమాదేవి వచ్చి భర్త పక్కన కూర్చుంది.

ఫణి అన్నాడు 'అబద్ధం దేనికిరా ఫూల్ ఉమాదేవికేసి చూస్తూ. "నే వచ్చింది నీకోసమే. వుద్యోగం నెపంమీద వచ్చాను. అందుకే అక్కడ దిగాను. లేకపోతే" ఉమాదేవిని నవనవ్వుగా చూస్తూ- "నిన్ను చూడ్డమే వీలుపడేదికాదు." ఉమాదేవి ముఖంలో నెత్తురు చుక్కలేదు.

పార్థసారధి అడిగేడు - "ఏరా! నువ్వింక పెళ్ళి చేసుకో దల్చుకోలేదా!"

"ఫ్రడాపిట్! నా సంగతి అలా వదిలెయ్. మరికాస్త తాగి. "అడగడం మరిచా- నీ కింతమంది పిల్లలు?"

"ఓనీ వన, ఒకేఒక ఆడపిల్ల - చాలా ముద్దొస్తుంది"

"ఏదీ ఎక్కడ?"

"యిదుగో యిక్కడా" అంటూ పార్థసారధి ఉమాదేవిని భుజంతట్టి చూపిస్తూ నవ్వేడు. ఫణి పగలబడి నవ్వేడు. ఉమాదేవి నవ్వలేదు.

ఫణి గ్లాసు ఖాళీచేస్తూ లేచేడు. ఆమెని చూసి ఏసా! ఎడ్రసు తెల్సిందిగా! రేపంతా కలుద్దాం" అతనిమీద పూర్తి చేసేడు.

పార్థసారధి ఎక్కడికోయ్ నీ ముఖం?

లేదురా వెళ్ళాలి. ఎర్లీ మాణింగ్ ఎంతో ముఖ్యమైన పనివుంది.

టెన- టెన్ థర్టీకి ఫ్రీ అవుతా. ఆ పైన అంతా ఖాళీ నాకు. రేపంతా నీతో వుండి ఎల్లుండి తెల్లారకట్టే వెళ్తా, సరేనా!"

"వస్తాంగా!"

"వైన్ కోటుంది. కాడుండి. ఫర్లా. నన్నింక చంపకు. పొద్దుటే అఫిషియల్ వర్కు చూసుకుని వస్తా. నువ్ ఆఫీసుక

సెలవుపెట్టి వచ్చెయ్. పగలూ, రాత్రీ మజా చేద్దాం – వస్తామరి."

"సరే మరి."

"అయినా వెధవ కొంప- ఈ మూల అడవిలో ఒంటరిగా ఏడవకపోతే కాస్త టౌన్ దగ్గరగా తీసుకోవచ్చుగా!"

"ఏం చేస్తాంరా. నాకు ఎలాట్ చేసిన క్వార్టర్స్. నా ఆఫీసుకూడా దగ్గర."

"సర్లే వుండు మరి. గుడ్ నైట్"

ఫణి కదిలేడు. ఉమాదేవి కదలకుండా చూస్తోంది. తలుపు దగ్గర ఆగి అతను తల తిప్పి ఆమెను చూసి మరోసారి "గుడ్ నైట్" అని కదిలేడు.



కానీ తనకీరాత్రిలా గడ్డురాత్రిగా మారుతుందనుకోలేదు. ఉమాదేవి!

* * *

పార్థసారథి ఆఫీసుకి తయారవుతున్నాడు. ఉమాదేవి డ్రస్సు, వగైరా సర్దిపెడుతోంది. ఆమె ప్రతి కదలికలో సూతింగారు కనబడుతోంది. చీటికీ మాటికీ వీధి వైపు చూసే ప్రతి ఎదురు చూపూ బెదురు చూపే అవుతోంది.

పాంటు మడత విప్పుతూ పార్థసారథి "వీడింకా రాలేదే?" అన్నాడు. ఉమాదేవి ఏమీ అనలేదు.

ఆఫీసుకి బైల్దేరుతూ. "వాడొస్తే లంచికి వుంచెయ్యి. నే వచ్చేదాకా వుండమను. సెలవు పెట్టి వచ్చేస్తా. వాడు పుస్తకాల పురుగు నవల్సు పడెయ్. నే వచ్చేదాకా తింటూ వుంటాడు." అని చెప్పి వెళ్ళేడు.

ఉమాదేవి సోఫా అంచు పట్టుకుని అలాగే కాసేపు నిలబడింది. ఉదయం ప్రశాంతంగా వున్నా ఆమెకు వుత్పన్నమవుతున్న ప్రళయంలాగవుంది. రేడియోట్యూన్ చేసి, నెమ్మదిగా ఆలోచిస్తూనే కిచెన్‌లోకి వెళ్ళింది. స్టౌ వెలిగించి. కాఫీ తయారు చేసుకుంది. కప్పులోపోసుకుని స్టౌ ఆర్పేసి మళ్ళీ హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చుంది. ఆగి ఆగి రెండుసార్లు సిప్ చేసింది. ఆ సిప్ చైడంతో కాఫీలో ఏదో కలపడం మరిచిపోయానన్న భావం కనబడుతోంది. ఆగి ఆలోచించింది, అంతుబట్టలేదు అరక్షణం తర్వాత హఠాత్తుగా స్ఫురించినట్టయి తల తిప్పి రేడియోకేసి చూసింది అదిపలుకలేదు తలెత్తి చూసింది. ఫాన్ ఆగిపోలేదు. తిరుగుతోంది. చేతిలో పేసర్లో కప్పు శబ్దం చేస్తోందిప్పుడు. టీపాయ్ మీద పెట్టేసి భయంగా లేచి నిలబడింది.

భయపడకు ఉమా! నాకాపాట నచ్చలేదు" బుక్ షెల్ఫ్ దగ్గర మోడా మీద కూర్చుని, ఏదో పుస్తకం తిరగేస్తూ అన్నాడు ఫణిచక్రవర్తి.

ఉమాదేవి ఉలిక్కిపడింది. కాస తేరుకొని "ఎప్పుడొచ్చావ్?" అనగలిగింది.

ఫణి లేచి ఆమె దగ్గరకు వస్తూ "ఏవన్నావ్? నాకు వినబడలేదు" అన్నాడు. అతను మరి దగ్గరయితే, ముఖం పక్కకు తిప్పుకొంది.

ఫణి తాపీగా కూర్చుని. యింకా తాపీగా జేబులోంచి తీసి టీపాయ్‌మీద రక్కుమని పిస్తూ పెట్టేడు.

ఉమాదేవి తల తిప్పకపోయినా అతను టేబుల్‌మీద బాటిల్ పెట్టాడని ఆమెమాపు మార్పులో రిజస్టరయింది.

"ఖాళీ గ్లాసు - ఐస్ వాటర్" అన్నాడు.

ఉమాదేవి యిప్పుడు ఎసురుగా తిరిగి చూసింది.

"తెచ్చిస్తావా?" అన్నాడు.

ఆమె ఏసురుగానే వెళ్ళి ఫ్రిజ్ తెరిచి ఐస్‌వాటర్ సీసా, బల్లమీంచి ఖాళీ గ్లాసు తెచ్చి అతని ముందు పెట్టింది.

ఫణి సీసా మూత తెరిచి గ్లాసులోకి విస్కీ వొంపి ఐస్‌వాటర్ కలుపుకుంటున్నాడు. ఆ కలిపే నీళ్ళశబ్దం కూడా ఆమెను కలవరపెడుతోంది. ద్రవం, వుపద్రవం తోడవుతున్నాయి. ఏం జరుగుతుందో? ఫణి తాగడం మొదలెట్టాడు.

ఉమాదేవిలో క్రమేపీ ఏదో ఆలోచన నిశ్చయాని కొస్తోంది.

అతను మరో సారి సిప్ చేసి, సిగరెట్ తీసి నోటో పెట్టుకుని జేబులు తడుముకున్నాడు. సిగరెట్ నోట్లోంచితీసి పట్టుకుని "చూడు ఉమా" అగ్గిపెట్టె మర్చిపోయి.

"ఎందుకొచ్చావ్ చెప్పు?" గట్టిగా. సూటిగా అడిగింది. ఫణి ఒక్కక్షణం ఆగి. చూసి మెట్టుమీద మెట్టుగా నవ్వుతూ ఒక్కసారి పెద్దపెట్టున నవ్వేడు.

ఉమాదేవి చూపు మారలేదు.

ఫణి నవ్వు ఆపి. "ముందు అగ్గిపెట్టె యివ్వు" అన్నాడు ఇస్తే ఆ రహస్యమేదో చెబుతానన్నట్టు. ఆమె వెళ్ళి తెచ్చి యిచ్చింది. అతను సిగరెట్టు వెలిగించుకుని ఒక దమ్ము లాగి తిరిగ్గా పొగ వదులుతూ. "కూర్చో" అన్నాడు.




ఆమె కూర్చోలేదు. "నా ప్రశ్నకి సమాధానం కావాలి. అన్నట్లు స్థిరంగా అతని కళ్ళల్లోకే చూస్తోంది

ఫణి మళ్ళీ జేబులు వెదుక్కుని, ఓ కాగితం వెతికితీసి ప్రారంభించేడు—

"ఎప్పట్నించో కలుద్దాం అనుకుంటూ కలియలేకపోతున్నాం నా ప్రాణ మిత్రుడివి నువ్వొక్కడివేరా. కనీసం ఒక రోజైనా సరదాగా గడుపుదాం, పైగా నీమీద బెంగతో రోజూ మా ఆవిడతో నేను నీ గురించే మాటాడేస్తున్నాను. నీ ఫొటో అయినా చూసుకుంటూ, దానికి చూపిద్దామంటే దగ్గర లేదు. నువ్వు మగాడివైనా, మా ఆవిడ నిన్ను పెళ్ళయినా మరువలేని నా పాత ప్రేయసి అంటూ జోక్ చేస్తోంది దానిది చాలా మంచి మనసు. నేను ప్రాణంగా ప్రేమిస్తే నన్ను ప్రాణాధికంగా ప్రేమిస్తుంది. మాది చింతలు లేని చిన్న కుటుంబం. ఒకసారి వచ్చి చూచిన నీవే సంతసింతువు. మైకంలో మంచి మిత్రుడ్ని మరువకు దేవదాసిపారు."

ఉత్తరం ఆమె చేతికిచ్చి మరో గుక్క మింగేడు. ఆమె అందుకుని అందులోకి చూసింది. అద్దంలాంటి తెల్లకాగితం తెల్లబోయింది. తేరుకుంది. తక్షణంగా చూసింది.

తను తిరుగాటుగా నవ్వుతూ చెప్పేడు — "వుత్తరం నాతో తేవడం అనవసరం అనుకున్నా అంతేత, ఆగి అన్నాడు "అలాగే రాశాడు. ఆగి వద్దామనుకున్నా. అనుకున్న ఆఫీసు టూర్ కాన్సిల్ అయింది. అంచేత తొరగా వచ్చేశా. మీ ఆయన సెలవు పెట్టి రాడానికి లేటవుతుందేమో, నేను ఒకసారిలా వెళ్ళొస్తా!" సీసా ఖాళీ చేసి లేచేడు ఫణి

"భోజనానికి వుండమన్నారు."

"రాత్రికికూడా వుంటా" ఖాళీ సీసాకేసి చూస్తూ. "తొందరలోనే వస్తా మరో సీసా తెచ్చుకునే వుద్దేశం ప్రకటించినట్టుగా చెప్పి కదిలేడు.

కారు కదిలి వెళ్ళిపోతున్న శబ్ద ఫేడ్ అవుతూంటే ఆమె తను గతంలోకి జారిపోతున్నట్టుగా ఫీల్ అయింది.

వాలుకుర్చీ కిటికీ పక్కనే వుంది. ఉమాదేవి అందులో కూర్చుని పూచల మధ్యకి చూస్తోంది. వాకిటో గన్నేరు చెట్టు కన్నీరు పెట్టులా కనబడుతోంది. ఆకులు టపటపలాడుతూ వానకి మిగిలి నిలిచిన నీటి బిందు

వుల్ని రాలుస్తున్నాయి. ఉమాదేవి రెప్పలు రెపరెపలాడుతూ కన్నీటి బిందువులు రాల్చేయి.

కిటికీ ఫ్రేములో గతాన్ని చూడటం మొదలెట్టింది:

—బీచ్‌లో వెన్నెల్లో ఫణీ తనూ దగ్గరగా కూచున్నారు. చేయి వేసి దగ్గరగా తీసుకోబోయాడు. తను తప్పించుకుంటూ అంది– "పెళ్ళయేదాకా మనం హద్దులు మీరొద్దు. మనసుల్ని కాస్త హద్దుల్లో వుంచుకుందాం."

ఫణి– "మన ప్రేమ మనసు హద్దులు దాటి నా వొళ్ళంతా ఆక్రమించింది. అనుభవానికి ఆత్రుతపడుతోంది"

నువ్వు మరీ వుండబట్టలేకపోతున్నావు ఫణీ. కాస్త వుండు.

"మగాణ్ని. నిన్ను అర్థం చేసుకున్నవాణ్ని. అర్థం చేసుకున్న వాళ్ళు అనుభవానికి అర్హులు" మళ్ళీ చెయ్యి వెయ్యబోయాడు

"నాకు కోపం వస్తుంది."

"నాకు రాదు."

"నాది కేవలం ఆరాధన కాదు. మనసునీ, శరీరాన్నీ సమానంగా ప్రేమించే సామాజిక దృష్టిగల ప్రేమవాదిని."

"ఎప్పుడూ చదివే పిచ్చి కాస్త తగ్గించు. అక్కడికి నాది సెన్సారు బలి అయిన ప్రేమయినట్టు" లేచి నిలబడింది.

"అప్పుడే లేచావేం?"

"ఇవాళ పౌర్ణమి. కెరటాల్ని చూడు. ఎలా ముందు ముందుకొస్తున్నాయో. ప్రేమలో ఇలాగే మునిగి కూర్చుంటే, కాళ్ళకి చుట్టుకుని లాక్కుపోతాయి" అంటూండగానే పెద్ద కెరటం ఒకటి పెద్ద హోరుతో వుప్పెత్తున లేచి దగ్గిరకంటా వస్తోంది. తను అడుగు వెనక్కి వేసింది.

ఆ కెరటం కిటికీ ఫ్రేమంతా ఆక్రమించి పెద్ద శబ్దంతో మీదపడి నట్టయి ఉమాదేవి ఉలిక్కిపడింది.

ఫణి కోపంగా అంటున్నాడు. "నువ్వు నాకు చేస్తున్నది నేనెక్కడా నిరూపించుకోలేని అన్యాయం. ఉమా! తప్పుచేస్తున్నావు. తప్పటడుగు వేస్తున్నావు. నా జీవితాన్ని నాశనం చేస్తున్నావు."

"నా పరిస్థితి అర్థం చేసుకో. అన్యాయం అయితే యిలా సంజాయిషీ చెప్పుకోవాలిన అవసరంలేదు. నాన్న వాళ్ళకి మాటిచ్చాడు.




నాకు జన్మిచ్చాడు. నా అన్నవాళ్ళకి దూరం కాలేను"

"నిస్సహాయతవల్ల ప్రేమికుణ్ని బాధగా వదిలిపోవాల్సి వస్తోందని చెప్పడానికేగా. మోసమూ చెయ్యాలి. నిర్దోషిగానూ బ్రతకాలి, ఉమా! ప్రేమకి ప్రేమే కారణం కావాలి, కారణాల్తో కదిలేది ప్రేమకాదు. నిది నిజమైన ప్రేమ అయితే మీ నాన్నగారితో నేను మాట్లాడుతా"

"లాభం లేదు. ఆయన నా మాటే చెవిని పెట్టలేదు. కోపిష్టి. మాటలు మిగిలితే నువ్వు సహించలేవు. నేను భరించలేను"

"నన్ను వదిలి బ్రతకడం భరించగలవు"

"ఫణీ."

"అవును ఉమా! త్రాసులో చెరో పక్కా నువ్వూ, నేనూ కూర్చుంటే మన ప్రేమ సరితూగేది. కానీ ఓ పళ్ళెంలో నన్ను కూర్చోబెట్టి మరో పళ్ళెంలో ఎవరినో కూర్చోబెట్టావు. ఆ వ్యక్తి గెలిచి తూగాడు. నేను తేలిపోయాను. తేలికై పోయాను."

"ఫణీ యిక మాటల్తో నన్ను వేధించకు. నేనింక నీకు చెప్పలేను. దయచేసి నన్ను మరిచిపో."

చాలా సేపు మౌనం.

"ఉమా! నేను నిన్ను తప్ప ఏదీ కోరను నువ్వు లభించ లేదు. నీ నిశ్చయం యిక మారదు. వెళ్తాను. దూరంగానే వెళ్తాను. నీ ఆలోచన అందినంత, దూరంకాదు. నా ఆలోచన అందనంత. అదీకాదు. నా పరిస్థితి లాగే మాటలూ తలక్రిందు లవుతున్నాయి. సరే. పోనీ. నీ జీవితానికి అడ్డురాను. విడిపోయేముందు నా దొక్కటే కోరిక."

"ఏమిటి?"

"కోరిక."

"ఫణి"

"మనం స్నేహితులుగా విడిపోదాం."

"నన్ను చాలా నీచంగా అంచనా వేస్తున్నావ్ ఫణీ!"

"అంతేనా?"

"నాన్నగారు నాకోసం ఎదురు చూస్తూ వుంటారు" తను అతనికి దూరంగా కదల సాగింది.

వెనక నుంచి ఫణి గట్టిగా మాట్లాడుతున్నాడు–"ఉమా! నా ప్రేమని వురితీశావు. నా జీవితం నాశనం చేశావు. ఉమా! నేను పిరికివాడిలా చచ్చిపోను. నిన్ను మర్చిపోను. నువ్ చేసిందీ మర్చిపోను. జీవితంలో ఎక్కడో ఎప్పుడో నాకు తారసపడకపోవు. నువ్వు నాకు చేసిన మోసానికి నా బాధ ఎలాంటిదో నీచేత అనుభవింపచేసి తీరుతాను "ఉమా! అప్పుడు ఎందుకూ పనికిరాని పశ్చాత్తాపం నిన్ను కలువునా దహిస్తుంది. నీ చివరిదాకా నిన్ను పగలూ రాత్రి క్షోభ పెడుతుంది. పగలూ రాత్రి క్షోభపెడుతుంది– పగ"– ఒక్కసారి వీచినగాలికి వూగిన గన్నేరు కొమ్మ ఫ్లాష్‌బాక్‌ని వైప్ చేసేసింది.

"ఆ వెధవింకా రాలేదా?" అంటూ పార్థసారధి ప్రవేశించాడు.

"ఆఁ" అని నిద్రలో నుంచి లేచినట్లు లేచి "యిప్పుడే వస్తానని వెళ్ళారు" అంది.

"ఊర్లోకి మని చెప్పకపోయావా?"

"చెప్పా, అయినా వచ్చేస్తా అని వెళ్ళారు"

పార్థసారధి షర్టు విప్పుతూ అడిగేడు—

"యివాళ ఏవిటి స్పెషల్స్?" ఉమాదేవిని

అప్పటి గానీ గుర్తు రాలేదు. వంట చెడం మరిచినట్టు "వస్తున్నా"- అంటూ పెరాగ్గా అని, గబగబా కిచన లోకి పరిగెట్టింది.

మధ్యాహ్నం ఫణి కాస్త ఆలస్యంగానే వచ్చేడు.

యిద్దరికీ భోజనాలు వడ్డించింది. "నువ్వు కూడా కూర్చో" అన్నాడు పార్థసారధి.

"మీరు కానివ్వండి. వంటింట్లో పని మిగిలింది. తర్వాత తింటాను" అనేసింది ఆమె.

వాళ్ళిద్దరూ భోజనాలు ముగించి అదే పనిగా కబురు కలబోసుకుంటున్నారు.

ఉమాదేవికి అన్నం హితవుగా లేదు. ఎలాగో అయిందనిపించి పక్క గదిలోకి వెళ్ళి నడుం వాల్చింది. నిద్రపడలో సేద తీర్చుకుందామనుకుంది కాని నిద్ర విడివ్వ లేదు వాళ్ళ కబుర్లే చెవులు రిక్కించి వింటోంది.

- ఫణి తన పాతకథ ఎప్పుడు చెప్పేస్తాడా? అని భయంగా వుంది. తప్పకుండా తన జీవితం సర్వనాశనం చేసే పెళ్ళాం. అన్నమాట ఆచరిస్తాడు. ఆయినా పనులు తప్పదు. ఆయన ఫణి మాటకి ఎంత విలువిస్తారో యిన్నాళ్ళ భర్త మాటల్లో బాగా అర్థం చేసుకుంది. యింకా చెప్పడంలేదు. తను వింటానని తెలుసనుకుంటా. అసలే వేటగాడు. పొంచిచూసి బాణం విసురుతాడు. అది తన గుండెల్లో సూటిగా గుచ్చుకుపోతుంది. భగవాన్! ఈ రోజు గట్టెక్కించు. ఎలా? ఈ ప్రమాదాన్ని ఆపేదెలా?"

ఎంత ఆలోచించినా అతన్ని విడిగా కలిసి అన్నీ ఒప్పుకుని కాళ్ళా వేళ్ళా పడటం తప్ప మార్గం కనబడటంలేదు. కనికరిస్తాడా? అసలే ఫణి. ఆది శేషువులా ఆదుకుంటాడో? కాల సర్పంలా కాటు వేస్తాడో? కోరిక మన్నిస్తాడో? తన కోరిక మన్నించ గోర్తాడో? ఏమైనాసరే కాపురం నిలబెట్టుకోవాలి. దానికోసం దేనికైనా సిద్ధపడాలి. లేకపోతే దావేశరణ్యం అవుతుంది. తనకి చావాలని లేదు. ఆయన కావాలని వుంది. ఏంచేసేది? ఫణి ఒక్కడూ విడిగా దొరకడంలేదు. ప్రొద్దుట వచ్చినపుడు దొరికిన అవకాశాన్ని తెలివి తక్కువగా ప్రవర్తించి పాడుచేసుకున్నా -

ఆలోచనలు అలా భయపెడుతుంటే ఉమాదేవికి మెదడంతా ఘనీభవించిపోతున్నట్టుంది.

రాత్రి పదిదాకా కొండచిలువలా పాకిందా రోజు.

స్నేహితులిద్దరూ అంతవరకూ స్నేహాన్ని స్మరించి పడబోసుకున్నారు.

భర్తకీ ఫణికీ వరండాలో పక్కలు వెయ్యమంటే వేసింది. ఇద్దరూ యింకా కబురు చెప్పుకుంటారు. ఫణి వొంటరిగా పడుకుంటే, రాత్రి భర్త బాగా నిద్రపోయాక వెళ్ళి వేడుకుందామనుకుంది. కానీ తన ప్రాణానికి కబుర్లు ఎప్పటికీ తన క్లాయి మాక్సు సంగతి తేల్చేస్తామంటున్నాయి. వాళ్ళిద్దరూ వరండాలో మంచాలెక్కారు. వాళ్ళ మాటలు వినేందుకు తను భయం ఎంత చెప్పి. హాల్లో పక్కేసుకుంది.

అన్నీ అక్కర్లేని మాటలే మాటాడుకుంటున్నారు. ఆయనకి కాస్త ఎక్కువైనట్టుంది. మాట రేడియో డిస్టర్బెన్స్‌లా వస్తోంది. ఫణి అమపులోనే వున్నాడు. కానీ ఇంకా చెప్తాననుకున్నది చెప్పడంలేదు. తనకి నిద్ర యివాళపట్టదని. తను వాళ్ళ మాటలు వింటున్నానని తెలిసిపోయిందుంది.

ఉమాదేవి మనసు అలిసిపోతోంది.

గడియారం రెండు కొట్టింది.

తనకి నిద్ర రాలేదు. రాదు. తన పాతకథ నిద్రపోయేవరకూ రాదు. ఫణి కూడా నిద్రపోడు. అనుకున్నది చేసేవరకూ ఆలోచనలు అతన్ని నిద్రపోనీయవు ప్రొద్దుట తను పనిలో వుండగా ఏ కాఫీ కలిపేప్పుడో నన్నా చెప్పక మానడు. లాభంలేదు ఆలస్యం చేస్తే అమృతం లాంటి బ్రతుకు విషం అవుతుంది. భర్త గురక వినిపిస్తోంది. ఆయన నిద్ర తనకి బాగా తెలుసు - తనభర్త ప్రాణానికి ఈశ్వరుడు నిద్దకి బ్రహ్మ.

ఉమాదేవి నిశ్చయాని కొచ్చేసింది.

మెల్లగా లేచింది.... నెమ్మదిగా తలుపు తీసింది.

వరండాలో చీకటి చిక్కగావుంది. భర్త పార్థసారధి గాఢనిద్రలో వున్నాడు. తను మెల్లగా ఫణి చక్రవర్తి మంచం దగ్గరకి నడిచింది. మోకాళ్ళమీద కూరుని. అతని తల దగ్గరకి వంగింది. విస్కీ వాసన గుప్పుమంటోంది.

"ఏయ్! ఫణీ!" రహస్యంగా పిలిచింది. గుండె కొట్టుకుంటోంది. "ఊఁ" అన్నాడు వెంటనే. తన ఊహ నిజమే. తనూ నిద్ర పోవడం లేదు. మెలకువగానే వున్నాడు.

అంది. "లేదను. అలాగే - ఒక్కసారి నే చెప్పేది శ్రద్ధగా విను. యిప్పుడే వినాలి ప్లీజ్! - ఏయ్ వింటున్నావా?"

"ఊఁ" అన్నాడు పాలో అవుతున్నట్టు. తాగడం వల్లేమో కంఠం తేడాగా అదిలా వినిపించింది.

ఉమాదేవి వుద్వేగంగా చెప్పింది.

"ఫణీ! నేను - నేను ఓడిపోయాను" ఆగి ఆగి మాటలు కూడదీసుకుంటూ అంటోంది. నీ మనసు నా మనసుకంటే చాలా గొప్పది. నన్ను క్షమించగలవు. ఇప్పుడు నా బ్రతుకు నీ చేతుల్లో వుంది. నన్ను రక్షించి నా కాపరం నిలబెట్టు.

- ఫణీ! ఎటు చూసినా నాకు ఒకటే దిక్కు. ఆయనొక్కడే దిక్కు. నన్ను దిక్కు లేనిదాన్ని చెయకు' - ఉమాదేవి దుఃఖం కట్టలు తెగింది. వెక్కి వెక్కి నిశ్శబ్దంగా ఏడవటం ప్రారంభించింది. మళ్ళా అంతలోనే అదుపులోకి తెచ్చుకుంటూ అంది. "ఫణీ! ఆయన కోసం, నా కోసం" ఏడుపు ఆగడం లేదు. 'అంతా నువ్ చెప్పినట్టే- మనం స్నేహితులుగా విడిపోదాం. కాదు. స్నేహితులుగా కలుద్దాం' అతని వొంటమీద చెయ్యి వేసింది.

"ప్లీజ్! మాట్లాడవూ! నా రహస్యాలు భద్రంగా కాపాడవూ!" ఆమె గొంతు బొంగురుపోయింది.

అతను కదిలేడు. ఉమాదేవిని పసిపాపలా మంచంమీదకి దగ్గిరకి తీసుకున్నాడు. ఆమె కన్నీరు తుడిచేడు. ముంగురులు సవరించేడు. వీపుమీద చేయివేస్తూ- "డోంట్ వర్రీ! యువర సీక్రెట్స్ ఆర్ సేఫ్ విత్ మి ఉమా!" అంటూ యింకా దగ్గరకు తీసుకుని ప్రేమగా గుండెలకి హత్తుకున్నాడు ఉమాదేవిని ఆమె భర్త పార్థసారధి.

అవతలి మంచంమీద ఫణి చక్రవర్తి గురక వారి అన్యోన్యతకి బేక్ గ్రౌండ్ మ్యూజిక్‌లా వినబడుతోంది. ★

